# 'నిరుపేద పిల్లలకు వైద్య సేవలందించడమే లక్ష్యం'

ఏన్కూరు : నిరుపేద పిల్లలకు వైద్య సేవలు అందిచడమే కిన్నెర మెమోరియల్ ట్రస్ట్ ఆశయమని ట్రస్ట్ స్థాపకులు కంఠంనేని రాజగోపాల్ అన్నారు. ఆదివారం ఏన్కూరు మండలం శ్రీరాంగిరి గ్రామంలో కిన్నెర మెమోరియల్ ట్రస్టు కార్యాలయాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులను క్యానర్స్, గుండెకు సంబంధించిన వ్యాధులు ప్రాణాలను హరింప వేయడంతో కలత చెందిన తాము కెఎంటిని స్థాపించామని, నిరుపేదలకు, పిల్లలకు ఉచిత వైద్యం, శస్త్ర చికిత్సలను సైతం నిర్వహిం చేందుకు ఆర్థికంగా సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ శిబిరాన్ని డాక్టర్ అర్.వెంకటే శ్వరరావు ప్రారంభించారు. అనం తరం పిల్లలకు పరీక్షలు నిర్వహించి ఈ ట్రస్టు ద్వారా 50 వేల రూపాయల విలువగల మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కిషన్, జెడ్‌పిటిసి సానీ, ఉపాధ్యక్షులు సెబాష్టియన్, సర్పంచ్ ఎం.పద్మ, ఎంపిటిసి రాంబాయిమ్మ, ఎన్.సత్యంబాబు, ఎన్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సోమవారం 28, జనవరి 2008 వార్త

# చిన్నపిల్లలకు ఆరోగ్య పరీక్షలు

ఏన్కూరు, జనవరి 27 ప్రభాతవార్త

కిన్నెర మెమోరియల్ ట్రస్టు విజయవాడవారి ఆధ్వర్యంలో ఆదివారం మండలపరిధిలోని శ్రీరాంగిరి గ్రామంలో చిన్నపిల్లలకు ఉచిత ఆరోగ్యపరీక్షా శిబిరం జరిగింది. 0-14సంవత్సరాల వయస్సులోపు వారికి ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. సుమారు మూడు వందల మంది ఈ శిబిరానికి హాజరయ్యారు. ఖమ్మం, హైదరాబాదు, విజయవాడ ప్రాంతాలకు చెందిన చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ ఆర్ వెంకటేశ్వరరావు, డాక్టర్‌రాధాకృష్ణమూర్తి, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ నాగమణి, చిన్నపిల్లలకు వైద్య, ఆరోగ్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీచేశారు. ఈ సందర్భగా ట్రస్టుఫౌండేషన్ కంఠంనేని రాజగోపాల్ మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల, స్నేహితుల సహాయసహకారాలతో ఈ ట్రస్టు ఏర్పాటు చేశామన్నారు. గుండె, శ్వాసకోశ సంబంద



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

వ్యాధులు, చిన్నపిల్లలకు దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా వైద్య,ఆరోగ్య పరీక్షలు చేస్తున్నామని, నిరుపేదలైన వారికి ఆర్థికంగా చేయూతనిస్తున్నా మన్నారు. ఖమ్మం జిల్లాలో మొదటిగా ఏన్కూరు మండలం శ్రీరంగిరి గ్రామంలోతమ ట్రస్టుఆధ్వర్యం లో ఉచిత ఆరోగ్యపరీక్షలు చేస్తున్నామని, ఇక్కడ ఐదేళ్ళపాటు ఈ కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శ్రీరాంగిరి గ్రామంలో కెఎంటి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ శిబిరానికి స్థానిక నెహ్రూయువజన్ చైతన్య సంఘంవారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి భుక్యా సాజి, గ్రామసర్పంచ్ ముక్తి పద్మ, ఎంపిటిసి వాగబోయిన బాయమ్మ, నల్లమల్ల సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద పిల్లలకు మెరుగైన వైద్యం

## శ్రీరాంగిరిలో కెఎంటి ఆరోగ్య శిబిరం

ఏన్కూరు, జనవరి 27( ఆన్‌లైన్): ఆర్థిక స్థోమత లేని నిరుపేద పిల్లలకు మెరుగైన వైద్యసేవలను అందించాలన్నదే కిన్నెర మెమోరియల్ ట్రస్ట్ అభిమతమని ఆ సంస్థ స్థాపకులు కంఠంనేని రాజగోపాల్ తెలిపారు. ఏన్కూరు మండలం శ్రీరాంగిరి గ్రామంలో ఆదివారం కిన్నెర మెమోరియల్ ట్రస్ట్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. తర్వాత 0–15 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సుమారు 3వందల మంది పిల్లలకు ఆదివారం నిర్వహించిన శిబిరంలో చికిత్సలు నిర్వహించారు. విజయవాడ, హైదరాబాదు, ఖమ్మంకు చెందిన పిల్లల వైద్యనిపుణులు ఆర్.వెంకటేశ్వరరావు, శ్రీనివాసనాయుడు, వై.నాగమణి,కె.నాగేశ్వరరావు, బి.శ్రీకాంత్, వి.రాధాకృష్ణ పరీక్షలు నిర్వహించారు. రూ.50వేల విలువైన మందులను పంపిణీ చేశారు. నెహ్రూ యువజన చైతన్య సంఘం ఆధ్వర్యంలో వసతులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి కిషన్, జడ్పిటిసి సోజి, ఉపాధ్యక్షులు సెబాస్టియన్, సర్పంచ్ పద్మ, ఎంపిటిసి రాంబాయమ్మ పాల్గొన్నారు.

### పరిశుభ్రతపై పోటీలు

ఇల్లు, పరిసరాలు పరిశుభ్రతపై కెఎంటి శ్రీరాంగిరి గ్రామంలో పోటీలను నిర్వహిస్తుందని ట్రస్ట స్థాపకులు కె.రాజగోపాల్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు నెలల పాటు ఇళ్ల పరిశుభ్రతపై కిన్నెర ట్రస్టు సభ్యులు ఇంటి పరిసరాలను ఆకస్మికంగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో ప్రధమ, ద్వితీయ, బహుమతులుగా ఇవ్వనున్నట్లు చెప్పారు.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సోమవారం 28 జనవరి 2008

## శ్రీరామగిరిలో పిల్లలకు ఉచిత వైద్యశిబిరం

**ఏన్కూరు:** కిన్నెర మెమోరియల్ ట్రస్ట్ విజయవాడ వారి ఆధ్వర్యంలో శ్రీరామగిరిలో ఆదివారం పిల్లల ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ శిబిరాన్ని విజయవాడకు చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వెంకటేశ్వర రావు ప్రారంభించారు. శ్రీరామగిరి పంచాయతీతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అన్నిగ్రామాల ప్రజలు తమ పిల్లలకు శిబిరంలో పరీక్షలు చేయించారు. సుమారు 200 మంది పాల్గొన్న శిబిరంలో చిన్నారులకు అవసరమైన రూ.50వేల మందులు ఉచితంగా అందజేశారు. అనంతరం ఇదే గ్రామంలో కిన్నెరట్రస్టు కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఈ గ్రామ పరిధిలో పిల్లలకు ప్రమాదభరిత వ్యాధులకు వైద్యపరీక్షలు, ఆపరేషన్‌లకు సహకరిస్తామని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో ఈ శిబిరాన్ని లచ్చగూడెం నెహ్రూ చైతన్య యువజన సంఘం వారి సహకారంతో నిర్వహించారు. శిబిరంలో విజయవాడ, హైద్రాబాద్‌కు చెందిన పిల్లల వైద్యనిపుణులు డాక్టరు వెంకటేశ్వరరావు, డాక్టరు శ్రీనివాసనాయుడు, డాక్టరు వైనాగమణి పాల్గొన్నారు. ఇప్పటివరకు ఐదుగురు చిన్నారులకు గుండె ఆపరేషన్, ఎనిమిది మందికి క్యాన్సర్ వైద్యానికి సహాయం చేశామని తెలిపారు. వైద్య శిబిరాలే కాకుండా గ్రామాల్లో పరిసరాల శుభ్రత కోసం పారిశుద్ధ్యంపై గ్రామస్థులకు పోటీలు నిర్వహించి పరిశీలనలో ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీయ రూ.2వేలు, తృతీయ రూ.వెయ్యిలు అందజేస్తామన్నారు.

## శ్రీరామగిరిలో మెగా వైద్య శిబిరం



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ వెంకటేశ్వరరావు

ఏన్కూర్, జనవరి 27 (మేజర్‌న్యూస్) : ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు సేవ చేసే భాగ్యం కలుగుతుందని డాక్టర్ ఆర్. వెంక టేశ్వరరావు అన్నారు. మండలం లోని శ్రీరామగిరి గ్రామంలో ఆది వారం కిన్నెర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిన్న పిల్లల వైద్య శిబిరాన్ని ఆయన ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ పల్లె ప్రాంతాలలో అంటు వ్యాధులు, ఇతర వ్యాధులు రాకుండా పారిశుద్ధ్యం జరిగేలా చూడాలని, దాని కోసం గ్రామస్తులు సహకరించాలన్నారు. తద్వారా రోగాలకు దూరంగా ఉండే అవకాశం ఉందని ఆయన అన్నారు. నెహ్రూ యువజన కేంద్రం నిర్వాహకులు నలమల సత్యంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 300 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయించిన నలమల సత్యంబాబును గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాధాకృష్ణమూర్తి, నాగమణి, శ్రీనివాసనాయుడు, ఎంపిపి భూక్యా కిషన్, జడ్పీటీసీ భూక్యా సాజి, సర్పంచ్ ముక్తి పద్మ, మాజీ జడ్పీటీసి నలమల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. శ్రీరామగిరి గ్రామంలో 5 సంవత్సరాలపాటు కిన్నెర మెమోరియల్ ట్రస్టు కేంద్రాన్ని ఏర్పాటుచేసి వైద్యసేవలు అందించడానికి సన్నాహాలు చేస్తోంది. దీనికి ఫౌండర్‌గా కంఠంనేని రవీంధర్ వ్యవహరిస్తారు.